ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 2ND AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 127 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 2 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 127 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి




# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

**అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు**
**వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు**
**దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ మీడియా పేరుతో అరాచకాలు**
**నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్1:**
ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన



గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా

# అక్రమాలు

**దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు**



**హైదరాబాద్,ఆగస్ట్1:**
తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది.
గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు- ఈడీ అధికారులు ప్రకటించారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు- సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు- గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు- వెల్లడైంది. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయి/???నికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు- తేలింది. మొత్తం తెలంగాణవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని ఈడీ అంచనా వేసింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది.



# సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

**అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్1:**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

**మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం**
**800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం**



నల్లగొండ,ఆగస్ట్1: నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷-కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల

# చర్చకు రండి..

**బీఆర్ఎస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ ఛాలెంజ్**



# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

**ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు**
**పాదయాత్రలో బిఆర్ఎస్‌పైఘాటు విమర్శలు**



**వికారాబాద్,ఆగస్ట్1:**
బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు-కుంటు-న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే

వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు-, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు- మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చర్చకు రండి..

హైదరాబాద్: తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల  పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్.

రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఇవాళ(శుక్రవారం ఆగస్టు1) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు  గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీని రాజకీయ సభగా మార్చారు:కార్పొరేటర్ దేదీప్య

ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య.

ఉచిత కరెంటు, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలను విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కేసీఆర్ ఎవరికీ సీటు కేటాయించిన బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసి పనిచేస్తామని ఉద్ఘాటించారు. ఉప ఎన్నికలో సీటు ఆశిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానానికి బదులుగా పార్టీ సీటు కేటాయిస్తే బరిలో ఉండేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.

బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం

చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.  భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి.  ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా  పటిష్టం చేయాలి. దీనికి ఆర్టీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ  అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో  స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక

చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే  సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.



# సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు.  కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు- తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు- సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు- విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

సామర్థ్యం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

# అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి

### లంచం అడిగితే సమాచారం ఇవ్వండి
### గత నెలలోనే 22 కేసులు నమోదు
### ఎసిబి అధికారుల వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1: ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు- చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు- తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు- తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ.30.32 లక్షలు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ.39కోట్లకు పైగా ఉందన్నారు. మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు- మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ.1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు- ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
### నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
### సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్1: జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది.

ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## సిఎం రేవంత్‌పై కేసు కొట్టివేత



హైదరాబాద్,ఆగస్ట్1:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది.

భాజపా ఫిర్యాదుతో రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగం వల్ల భాజపా పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.

# జిల్లాలో యూరియా కొరత లేదు.

**యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి.**
**సరైన ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.**
**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /31 జూలై / అక్షరం న్యూస్ /**

జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు.

రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని, నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు.ఈ సీజన్లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు.అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని, ఇవి పంటల ఉత్పాదకత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. అజోల్ల వల్ల పశుగ్రాస సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా, మట్టిలో మైక్రోబయాలజికల్ జీవ క్రియలు మెరుగవుతాయని వివరించారు. బయోచార్ వాడకం వల్ల నేలలో తేమ నిల్వ పెరిగి, దిగుబడి పెరుగుతుందని వెల్లడించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి. సరిత, మార్క్ఫెడ్ డిఎం సునీత, సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ -11 వ విడుతలో 54 మంది బాలకార్మికులకు విముక్తి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 31 జూలై అక్షరం న్యూస్ :**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11 విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ 11 విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ -11కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ -11లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్బంగా ఎస్పీ అభినందించారు.

## సిపిఎం పోరాట ఫలితంగానే ప్రధాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం.

**ముస్సిపల్ , ఆర్ అండ్ బి అధికారులకు అభినందనలు తెలిపిన సిపిఎం నేతలు, బస్తి వాసులు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 31 జూలై/ అక్షరం న్యూస్ :**

ప్రధాన రహదారి పనులు పరిశీలించిన సీపీఎం నాయకత్వం. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఉన్న ప్రధాన రహదారి సెవెన్ హిల్స్ నుండి సింగరేణి ఆసుపత్రి వరకు ఉన్న పెండింగ్ లో ఉన్న రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాల సేకరణ, బస్తీలో ధర్నా నిర్వహించడం, చివరికి మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఫలితంగ రోడ్డు విస్తరణ పనులు సంబంధిత అధికారులు వేగవంతం చేశారన్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కాకపోవడం వల ప్రజలు అనేక సమస్యలు పడ్డారని భూక్య రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేసిన సంబంధిత అధికారులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు ,శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలకు వన్యప్రాణి బలి



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఆగస్టు 1**

మండలంలోని సుబ్బంపేట పంచాయతీ పరిధిలో గల బి ఎస్ రామయ్య నగర్ సమీపంలోని శుక్రవారం తెల్లవారుజామున ఇసుక లారీ ఢీకొని వన్యప్రాణి నక్క మృతి చెందింది. ఇసుక లారీ ఢీ కొనడం వల్ల నక్క యొక్క శరీర భాగాలు చిందరవందరగా అయిన్నాయి. సుబ్బంపేట పంచాయతీలో విచ్చలవిడిగా ఇసుక ర్యాంపులు ఉండడం వల్ల రోజుకు కొన్ని వందల లారీలు రై రై అంటూ పరుగులు తీస్తున్నాయి. ఈ ఇసుక లారీలు మనుషుల మూగ జీవాల ప్రాణాలను తీయడమే కాకుండా వన్యప్రాణుల ప్రాణాలను కూడా తీస్తున్నాయి. మండల కేంద్రంలోని ఇసుక లారీలు ఒక్కసారిగా పది పదిహేను లారీలు రై రై మంటూ పరుగులు తీయడంతో పాదచారుల వాహనదారుల కాళ్ళల్లో దుమ్ము పడి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపార దారులు లారీల వల్ల వచ్చే దుమ్ము ధూళి వల్ల వ్యాపారాలు సాగడం లేదని మనోవేదన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక లారీలను కట్టడి చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# పదేళ్ల పరిపాలనలో బి ఆర్ఎస్ కు ప్రజా సమస్యల గుర్తు రాలేదా...,?

**-ఓట్లు దండుకోవడాని కి బిఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు నమ్మొద్దు**
**పదేళ్లు పరిపాలనలో ఈతవాగు హైలెట్ బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదు**
**గోదావరి పరివాహక ప్రాంత ప్రజల ఓట్లను అడిగే హక్కు బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లకు లేదు**
**కొండా చరణ్ బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు**




**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఆగస్టు 1**

మండల కేంద్రంలో బీఎస్పీ మండల కార్యాలయంలో పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు గోదావరి పరివాహక ప్రాంత ప్రజల ఓట్లు అడిగే హక్కు ఇసుమంత కూడా లేదని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ ఆ ప్రాంతం లోనీ ఏ సమస్యల పరిష్కారం చేయలేదని అన్నారు. సమస్యల పరిష్కారం చేయకపోగా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయని విమర్శించారు. పదేళ్ల పరిపాలనలో బి ఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలు గుర్తుకు రాలేదని మళ్లీ ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చేసరికి అధికారంలోకి వస్తే ఆ సమస్యలు పరిష్కరిస్తామని బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు రేగ కాంతారావు పేరు తోటి ప్రకటన చేయడం ఎంతో హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎన్నికలు వస్తే తప్ప బి ఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలు గుర్తుకు రావా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే డ్రామాలు ఇకపై బి ఆర్ఎస్ నాయకత్వం బంధు చెయ్యాలని అన్నారు. చర్ల మండల ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టడం ఎవ్వరికి సాధ్యం కాదని ప్రజలు అన్ని గమనిస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే కోరేగడ్డ భూములు ముంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబడిందని దండుపేట నుంచి సీ కత్తి గూడెం వరకు ఉన్న రోడ్డు ధ్వంసం అయ్యిందని అన్నారు. ఫైర్ స్టేషన్ ఇవ్వలేదని డిగ్రీ కాలేజ్ ఇవ్వలేదని అంతేకాకుండా వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వంగా నిలిచిందని విమర్శించారు. చర్ల మండలం లో ఏ సమస్య పరిష్కరించకుండా సంక్షేమ పథకాల ను ఎరగా చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వం వెలగబెట్టినప్పుడు కాలం వెళ్ళబుచ్చారని మళ్లీ ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని ఈ డ్రామాలను తక్షణమే బంద్ చేయాలని హెచ్చరించారు. స్థానిక ప్రాంత ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోని

బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బహుజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఎస్పీకి అధికారం ఇవ్వాలని తద్వారా సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ చర్ల మండలం ఉపాధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్ మండల కార్యదర్శి సామల ప్రవీణ్ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ మండల ఈసీ మెంబర్ కొండ కౌశిక్ మండల ఈసీ మెంబర్ పంబి మొగలపల్లి సెక్టార్ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు






## షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీస్వ టీజీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టి యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు. ముందుగా షీ టీం మరియు కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ యు మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము,ఏఎస్సై నాగయ్య,మరియు షీ టీం సభ్యులు మల్లికాంబ,రాంబాబులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని తాసిల్దార్ వినతి పత్రం

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 01(అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు నరేంద్ర మోడీ పేరుతో ఫోటో పెట్టాలని బిజెపి మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ఇందిరమ్మ ఇండ్లు అని చెప్పుకుంటున్న నాయకులు మీ వాటా ఎంతో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోలు పేర్లు కూడా ఇందిరమ్మ ఇండ్లకు పెట్టాలని డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ పేరు పెట్టకపోతే బిజెపి మండల శాఖ తరపున పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్ జీతుల రాజయ్య పోలోజు శ్రీహరి మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి బూతు అధ్యక్షులు రాచర్ల అశోక్ చాతల కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఆగస్టు 1**

జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు శుక్రవారం నాడు మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు తోట మల్ల గోపాలరావు అధ్యక్షతన విద్రోహ దినం కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి విచ్చేశారు. ముందుగా నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి నిరసన పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని వెంటనే రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు సీనియర్ నాయకులు తడికల లాలయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంగూరు నరసింహారావు సీనియర్ జర్నలిస్ట్ దొడ్డ ప్రభుదాస్ మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి బోళ్ల వినోద్ నియోజకవర్గ నాయకులు తోటమల్ల విజయరావు,రుంజా రాజా నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ నిట్ట అబ్బులు, రుంజా సుమన్ నాయకులు కొంగూరు సత్యనారాయణ తోటమల్ల కృష్ణారావు, జెట్టి వెంకటేశ్వర్లు తోకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది**

**ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

**కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ఆగష్టు 01 (అక్షరం న్యూస్)**

జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పి.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు.

ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఫ్రైడే డ్రైడే ను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టి డెంగ్యూ ని నివారిద్దాం**

**పాత వస్తువులు, కూలర్స్, పూలకుండీలలో నీరు నిల్వ ఉంచరాదు**

**ఖమ్మం నగరం 3వ డివిజన్ లోని రెయిన్‌బో నగర్ లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ఆగష్టు 01 (అక్షరం న్యూస్)**

ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ లో ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రైయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రే మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, కూలర్లు, కుండలు, పాత టైర్లు, సీసాలు, నిరుపయోగమైన గాబులు, వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, కొబ్బరినూనె చల్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, అవసరమైన చోట సైడ్ కాల్వలు నిర్మించాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు, అధికారులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**లే-ఔట్ లో 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల డిజైన్ మ్యాప్ ఫైనల్ చేయాలి**

**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ఆగష్టు 01 (అక్షరం న్యూస్)**

ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పాటు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే లే - ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమునా తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి జన్మదినం సందర్భంగా బీపీ మిషన్ వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఆగస్టు 1**

బాల్య మిత్రుడు సిద్ధి రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మిత్రులు లక్ష్మి నరసింహా రెడ్డి అరుణ్ బాబు విజయ్ లు గవర్నమెంట్ హాస్పటల్ కు బీపీ మిషన్ ను వితరణ గా అందజేశారు. గత కొద్ది రోజులుగా హాస్పటల్ నందు బీపీ మిషన్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని మిత్రుడి జన్మదిన సందర్భంగా రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బీపీ మిషన్ ను వితరణ గా అందించడం జరిగిందని మిత్రులు లక్ష్మి నరసింహా రెడ్డి తెలిపారు. యువత పుట్టినరోజు పెళ్ళి రోజు అంటూ వృధా ఖర్చు చేయకుండా సమాజ సేవకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి వర్ధన్ డాక్టర్ పెద్దాడ గీతానంద పార్వతి కాంత్ సినియర్ జర్నలిస్టు బొబ్బిలి పాటి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా రోప్ వే తో పర్యాటక అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ఆగష్టు 01 (అక్షరం న్యూస్)**

ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లెపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## గిరిజన విద్యార్థుల నుండి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ఆగష్టు 01 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన విద్యార్థుల తల్లి దండ్రులు, 2025-26 విద్యా సంవత్సరమునకు గాను గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆరుగురు (06) గిరిజన విద్యార్థులు కోయ-3, లంబాడా -2, మిగిలిన గిరిజన కులముల వారికి-1 (ఇందులో బాలురకు -3, బాలికలకు-3) లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామాంతపూర్, హైదరాబాద్ లో ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి ప్రవేశము డే స్కాలర్ గా కల్పించుటకు గాను విద్యార్థుల ఎంపిక కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హత కల్గిన ఆసక్తి గల గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తమ కుమార్తె కుమారుని దరఖాస్తులు ఉప సంచాలకుల వారి కార్యాలయం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయం నుండి పొంది సంబంధిత ధృవీకరణ పత్రములు జతపరచి ఈనెల 8వ తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు సమర్పించవలెనని ఆయన అన్నారు. విద్యార్థి తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం పట్టణ వాసులకు రూ.2,00,000/- మరియు గ్రామీణ ప్రాంతాల ప్రాంతాలవారి రూ .1,50,000/- లకు మించరాదని, ఇట్టి ధ్రువీకరణ పత్రములు తాహశీల్దార్ చే ఇటీవల కొత్తగా (మీ సేవ ద్వారా) జారీ చేసినదై ఉండవలెనని ఆయన అన్నారు. 1. విద్యార్థులు 2018 జూన్ 01వతేదీ నుండి 2019 మే 31వతేదీ లోపు జన్మించిన వారై ఉండవలెనని, ఇట్టి జనన ధృవీకరణపత్రము మున్సిపల్ కార్పోరేషన్/ మున్సిపల్ బోర్డుచే గ్రామ పంచాయతి / గాని లేక తహశీల్దార్ చే (మీ సేవ ద్వారా) గాని జారీ చేసినదై ఉండవలెనని, 2. విద్యార్థుల కులము మరియు నివాస ధ్రువీకరణ పత్రములు సంబధిత తహశీల్దార్ చే (మీ సేవ ద్వారా) జారీ చేసినదై ఉండవలెనని, 3. పూర్తి చేసిన ధరఖాస్తులతో పాటు పాస్ పోర్టు సైజు ఫోటోలు (03), ఆధార్ కార్డు, ఆదాయం, కులం, నివాసం మరియు జనన ధృవీకరణ పత్రముల నఖలు కాపీలు గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేసి జత చేయవలెనని (ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా తీసుకుని రాగలరు) ఆయన కోరారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగష్టు 1/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తిమ్మంపేట వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ లో దగ్గు,జలుబు, ఒళ్ళు నొప్పులు, జ్వరాలకు, మందులు ఇవ్వడం జరిగింది మరియు బీపీ,షుగర్, మరియు రక్త పరీక్ష మూత్ర పరీక్షలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఈ శిబిరంలో ఒపీ 54, బిఎస్ 3, ఆర్డిటి 3, చూడడం జరిగింది అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ బిక్షపతి, ఎం ఎల్ హెచ్ పి ప్రదుష, ఏఎన్ఎం యాకమ్మ, ఆశ మహేశ్వరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్ట్ 1/అక్షరం న్యూస్**
:-కేసముద్రం మున్సిపాలిటీ టౌన్ కమిటీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ అధ్యక్షతన శుక్రవారం ఎన్నుకోవటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ పాల్గొనడం జరిగినది. నూతన కమిటీలో భాగంగా అధ్యక్షులుగా జెల్లం పెల్లి శ్రీకాంత్ మాదిగ మరియు ప్రధాన కార్యదర్శిగా జన్ను చంటి మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుండె రామచంద్రు,జల్లం పెల్లి చోటు, జల్లంపల్లి శ్రీనివాస్,కొంగర పెద్ద శ్రీనివాస్,గుండె యాకన్న, ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గుండె హరీష్, జలంపల్లి సురేష్, జల్లంపల్లి చింటూ, తదితరులు పాల్గొనడం జరిగినది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై ఇంత పెద్ద బాధ్యత పెట్టినటువంటి కంటిపూడి అరుణ్ కు మరియు బిర్రు యుగేందర్ కు మరియు జన్ను కృష్ణ కు ఉద్యమాభివందనాలు తెలియజేయడం జరిగినది.

# జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్జి-3, ఏపఏ జిఎంలు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 01 అక్షరం న్యూస్:**



జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏపీ ఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.
వారు మాట్లాడుతూ జూలై నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.22 లక్షల టన్నులు అనగా 73 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 13.07 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 138 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.79 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జూలై నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.85 లక్షల టన్నులు అనగా 77 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.37 లక్షల టన్నులు అనగా 69 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు జూలై నెలలో నిర్దేశించిన 1.35 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 10 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని, అదేవిధంగా 0.03 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షకాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# కల్వల మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎంఓ ఆజాద్

## – తక్షణమే ఫోన్లు డిపాజిట్ చేయండి



**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్ట్ 1/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని మోడల్ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏ ఎం ఓ తరగతి గదిలోకి వెళ్లి క్షుణ్ణంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి చదవడం రాయడం లో వెనుకబడిన విద్యార్థులకు చక్కటి సూచనలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ నేటి నుండి ఉపాధ్యాయులకు ముఖ హాజరు కార్యక్రమం ఉంది కాబట్టి సకాలంలో పాఠశాలకు చేరుకోవాలి పాఠశాల సమయంలో ఫోన్లు వాడకూడదు. స్లో లెర్నర్స్ వారిపై దృష్టి సారించండి విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ చాలా ముఖ్యం అడ్మిషన్లు చాలా తక్కువగా ఉంది వెంటనే అడ్మిషన్ల సంఖ్య పెంచండి అని ఉపాధ్యాయులకు తగు సూచనలు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాల అందించడంపై దృష్టి పెట్టాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -3 నెలలో కార్పొరేషన్ పరిధిలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి**

**విద్యా బోధనలు ఏఐ టూల్స్ వాడకం పట్ల అవగాహన పెంచుకోవాలి**

**జిల్లాలో మెరుగైన విద్య అమలు పై రామగుండం చెందిన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 01 అక్షరం న్యూస్**
ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాల అందించడం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో మెరుగైన విద్య అమలు పై రామగుండం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రాథమిక పాఠశాలలో ప్రతి రోజు పిల్లల కు ఏఐ ల్యాబ్ లో కనీసం 20 నిమిషాలు హాజరయ్యే విధంగా షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి మార్పులు చేయాల్సిన అవసరం లేకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో 30 శాతం విద్యార్థులు చురుగ్గా ఉంటారని, కొంచెం ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే మరో 40 శాతం విద్యార్థులు సైతం బాగా చదువుతారని, మిగిలిన 30 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడం చాలెంజ్ గా తీసుకుని ఉపాధ్యాయులు పని చేయాలని, చివరి విద్యార్థి వరకు మనం చెప్పే పాఠాలు అర్థాలు కావాలని అన్నారు. తరగతి గదిలో బోధన లో పిల్లలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి అన్



అకాడమీ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు 3 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం వల్ల ఉపాధ్యాయుల చాలా వరకు పని భారం తగ్గుతుందని అన్నారు .పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. విద్యార్థులు వర్క్ బుక్ ఉపయోగించేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కంప్రహెన్షన్ స్కిల్ వస్తే గణితం సైన్స్ సోషల్ బాగా అర్థం చేసుకుంటారని, బేసిక్ విద్యా ప్రమాణాల పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోండి

## -కేంద్ర పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త కె.తరుణ్ కుమార్ -ఆర్జి-3, ఏపీఏ ఏరియాలో పర్యటించిన

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 01 అక్షరం న్యూస్:**
గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. ముందుగా జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు లతోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గనులలో, ఏరియాలో పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. అనంతరం రామగుండం కోల్ మైన్ ఏర్పాటు కోసం సర్టిఫైడ్ కాంప్లాన్స్ రిపోర్టు లో భాగంగా జీడీకే-10 ఇంక్లైన్, అడ్రియాల లాంగ్ వాల్, ఓ.సి.పి-2 ఉపరితల గనులను సందర్శించి గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడేందుకు చేస్తున్న పనులను పరిశీలించారు. అడ్రియాల లాంగ్వల్ గని ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం యం. రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, కె.జనార్ధన్, ఎన్విరాన్మెంటల్ డి.జి.యం పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, మేనేజర్లు కె.వి.రామారావు, సునీల్ కుమార్, సుధాకర్, అధికారులు కిషన్, రవికిరణ్, సురేష్, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# పేదింటి ఆడబిడ్డకు అండగా బాదావత్ పవన్ కళ్యాణ్.

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 1/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండ (ఎస్టి కాలనీ)కి చెందిన గుగులోత్ బిచ్చ నాయక్-బద్రి దంపతుల రెండవ కుమార్తెన గుగులోత్ స్వప్న వివాహం వరుడు బానోత్ నరేష్ తో శుక్రవారం జరిగింది. 10 సంవత్సరాల కిందట తల్లిని కోల్పోయిన స్వప్న తన తండ్రి గుగులోత్ బిచ్చ నాయక్ రోజు వారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆరు సంవత్సరాల కిందట పెద్ద కూతురు గుగులోత్ సంగీత కు వివాహం జరిపించాడు. తల్లి లేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి తోచిన సహాయాన్ని అందించాలని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాధవత్ పవన్ కళ్యాణ్ నాయక్ నీ కోరగా క్వింటా బియ్యాన్ని అందజేశారు.



# విద్యుత్ షాక్‌తో పంచాయతీ కార్మికుడు మృతి

**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 1/అక్షరం న్యూస్:-**
విద్యుత్ షాక్ కు గురై శుక్రవారం మధ్యాహ్నం గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన మడకం విజయ్(42)బీసీ మరి గూడెం గ్రామపంచాయతీలో విద్యుత్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం శాంతినగర్ లో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో సీలింగ్ ఫ్యాన్ బిగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అప స్మారక స్థితిలోకి వెళ్ళాడు. స్థానికులు హుటా హుటిన చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినప్పటికీ అప్ప టికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీ కరించారు. విజయ్ మరణ వార్తతో గ్రామపంచా యతీ కార్మికుల్లో,గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుడి భార్య మడకం భాగ్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు. డ్రైవర్, ఓనర్ రిమాండ్‌కు తరలింపు





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగష్టు-01(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల పరిధిలోని అక్రమంగా అవునూర్ గ్రామ శివారులో మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిసున్న ఇసుక ట్రాక్టర్ ను గురువారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు.వెంకటాపూర్ గ్రామానికి చెందిన మామిండ్ల పర్శరాములు, రాం లక్ష్మణ పల్లి గ్రామనికి చెందిన ట్రాక్టర్ యజమాని పాక రామస్వామి ని పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే డ్రైవర్, ఓనర్ లపై కేసులు నమోదు చేస్తే రిమాండ్ కు తరలిస్తామని హెచ్చరించారు

## డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎస్ ఐ గణేష్



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగష్టు-01(అక్షరం న్యూస్)**
రోడ్డు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషనలో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన వాడడంతోపాటు, పెద్ద శబ్దంతో పాటలు ప్లే చేసే ట్రాక్టర్ డ్రైవర్లను ఉపేక్షించేది లేదన్నారు. డ్రైవర్లు లైసెన్సలు కలిగి ఉండడంతోపాటు, వాహన రికార్డులు ఐనా ప్రతి ట్రాక్టర్ నెంబర్ ప్లేట్, ఇన్సూరెన్స్, ఆర్ సీ తప్పకుండ కలిగి ఉండాలని, మైనర్లను డ్రైవర్ల గా పెట్టకూడదన్నారు. ఎవరయినా ఇసుక, మట్టి అనుమతి లేకుండా తరలిస్తే చట్ట ప్రకారం కేసులు చేస్తామన్నారు..ట్రాలీలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను అతికించుకోవాలన్నారు. నిబం దనలు పాటించని వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశం లో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు

## ఆర్ఎంపి మండల అధ్యక్షుడిగా బొద్దుల జగదీశ్వర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) 01 ఒకటి అక్షరం న్యూస్:**
రామగిరి మండలం ఆర్ ఎం పి, పీఎంపీ సంఘం మండల అధ్యక్షునిగా మూడోసారి బొద్దుల జగదీశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ఆర్ఎంపీ భవనంలో డివిజన్ అధ్యక్షులు కె.వి చారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడుగా బొద్దుల జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీగా గండి పైడయ్య, కోశాధికారిగా నాంసాని సందీప్, ఉపాధ్యక్షులుగా సుంకే ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మండల ఆర్ఎంపీ డాక్టర్లు ఎన్నుకోబడిన నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు ఆనంద్, శంకర్, అశోక్, నరసింహారెడ్డి, బుద్ధార్తి వెంకటేష్, సుభాష్, సిరిపురం సదానందం , రవికుమార్ , వొళలా మల్లేష్, సిహెచ్ మాణిక్యం, రాజు, సిహెచ్ అనిల్, రామచంద్ర రెడ్డి, బ్రహ్మం, రాము తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల కోరుతూ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌కి వినతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీ శ్రీధర్‌ను రామగుండం డి యు ఆర్ సి సి సభ్యులు అనుమాస శ్రీనివాస్ జీన్స్ కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం, రామగుండం రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అనుమాస శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇప్పటికే ఈ అంశంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కి వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. రామగుండం నగరం అభివృద్ధిలో భాగంగా ఈ రైళ్ల నిలుపుదల ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సిపిఆర్ఓ శ్రీధర్ గారు సానుకూలంగా స్పందించి, ఈ అంశాన్ని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయానికి పంపిస్తానని హామీ ఇచ్చారు.

# రాష్ట్ర మత్స్యశాఖ ఛైర్మన్ కు పలు సమస్యల వినతి పత్రం



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 01(అక్షరం న్యూస్)**
మత్స్యపార్సిరామిక సంఘం జిల్లా డైరెక్టర్లు రాష్ట్ర ఫిజరీస్ కార్యాలయంలో రాష్ట్ర పిజరిష్‌రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి మచ్చ పారిశ్రామిక సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని వినతి పత్రం ఇచ్చిన పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్స్ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు మళ్లీ తిరిగి పంపించడం జరిగిందని ఈ సంవత్సరం అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని నాణ్యమైన చేప పిల్లలు దొరకక్కపోతే మత్స్య పారిశ్రామిక సంఘాలకు సబ్సిడీ డబ్బులు సంఘాలకు కనుక ఇచ్చినట్లయితే ప్రతి సంఘం సభ్యులు నాణ్యమైన చేప పిల్లలను తెచ్చుకోవడం జరుగుతుందని దాని ద్వారా మత్స్యకారులు మేలు జరుగుతుందని అన్నారు అదేవిధంగా మత్స్యకారులకు మత్స్యశాఖ పథకాలు పెట్టీ మత్స్యకారులకు తోడుగా ఉండాలని అదేవిధంగా మత్స్య కార్మికులకు వ్యాపారం చేసుకోవడానికి వాహనాలను కూడా సబ్సిడీలో అందించాలని కోరడం జరిగిందని అన్నారు దానికి చైర్మన్ స్పందిస్తూ గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకొని మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టీ ప్రోత్యహిస్తాము అని హామీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్స్ పోతరవేని క్రాంతి కుమార్ అయిలావేని వీరాస్వామి ముదిరాజ్ పెద్దపల్లి సుజాత ముదిరాజ్ పోచయ్య ముదిరాజ్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ తాళ్ళ తిరుపతి ముదిరాజ్ రేళ్ళ కోటయ్య ముదిరాజు బోయిరి శ్రీకాంత్ ముదిరాజ్ పొలవేని మొండయ్య ముదిరాజ్ మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ ముదిరాజ్ లు పాల్గొన్నారు...



## పాఠశాల లో బాల భవిత హెల్త్ మెడికల్ క్యాంపులు







**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగష్టు -01(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల పరిధిలో ని నామపూర్ ఆదర్శ పాఠశాల,ముస్తాబాద్ కె జిబీ వి బాలికల పాఠశాల లో, ముస్తాబాద్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ బాలుర వసతి గృహము, లలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు బాల భావిత మెడికల్ క్యాంప్ ను పోతుగల్ ప్రాథమిక వైద్య అధికారిని బత్తుల గీతాంజలి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశంచి వారు మాట్లాడుతూపరిసరాల పరిశుభ్రత, వర్షాకా లంలో వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు వ్యక్తి గత శుభ్రత పాటించాల న్నారు అనంతరం విద్యార్థులకు ఆరోగ్య రక్ష కార్డులు అందచేసారు. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్స్ జ్యోతి, హెల్త్ సూపర్ వైజర్ ప్రసాద్,హెల్త్ సూపర్ వైజర్ ఏళ్లగొండమ్మ ఎం ఎల్ హెచ్ పి లు ఉదయ్, రజిత, రమ్య, ఏ ఎన్ ఎం లు ఆశాలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఆర్ఎంపి సంఘం నాయకులను సన్మానించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 01 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలో నూతనంగా ఎన్నికైన ఆర్ఎంపి పిఎంపి సంఘం మండల అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి పైడయ్య, కోశాధికారి మాంసాని సందీప్ లను శుక్రవారం నాగపెల్లి గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శాలువా తో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీ కే చారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కండే పోశం తదితల్లి పాల్గొన్నారు.

# మా భూములు ఇవ్వబోమని తేల్చి చెప్పిన మేడిపల్లి రైతులు

## -పోలీస్ బందోబస్తుతో ప్రజాభిప్రాయ సేకరణ





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 01 అక్షరం న్యూస్:**
సారవంతమైన భూములు ఇచ్చేస్తే మాగతి ఏం కావాలి? మా ప్రాణాలైనా ఇస్తాం కానీ, సెంటు భూమి కూడా ఇవ్వబోమని రత్నాపూర్ శివారు మేడిపల్లి రైతులు తేల్చి చెప్పారు. శుక్రవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంథని హార్డీవో కాసబోయిన సురేష్ ఆధ్వర్యంలో గ్రామసభలో రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ బి సుమన్ ప్రభుత్వం సేకరిస్తున్న 203.31 ఎకరాలకు భూమికి సంబంధించిన ప్రభుత్వ పట్టా భూమి( అసైనడ్ ల్యాండ్) 56.12, పట్టా భూమి 147.19 ఎకరాల సర్వే నెంబర్లు రైతు వివరాలు చదివి వినిపించి రైతుల అభిప్రాయాలు అభ్యంతరాలు తెలుపుమని చెప్పారు.ఇందులో 60 మంది రైతులు భూమి ఇవ్వమని నిరాకరించారు, 19 రైతులు అంగీకారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా అభిప్రాయ సేకరణకు వచ్చామని రైతుల అభిప్రాయాలు జిల్లా కలెక్టర్ %ఎఱ% అందజేయడం తరుగుతుందని ఆర్డిఓ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం బలవంతంగా సేకరించాలనుకుంటోంది. ప్రభుత్వం వినిపించుకోక పోగా, మాపై ఒత్తిడి తెస్తోంది. దీంతో కొద్ది రోజులుగా మేము ఆందోళన చేపట్టాం. అయినా ప్రభుత్వ పెద్దల వైఖరిలో మార్పు రాలేదని వాపోయారు. ఏది ఏమైనా మా భూమి ఇచ్చేలేదని తెలిసి చెప్పారు. ఈ కార్యక్రమానికి రామగిరి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ జోనల్ ఆఫీసర్ వై మహేశ్వర్, మేనేజర్ జె సురేష్, ఆర్ ఐ మహేష్, సర్వేయర్ రాధిక, పంచాయతీ సెక్రెటరీ సంతోష్, అధిక సంఖ్యలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలనకు ప్రజలు కూడా సహకరించాలి...

## - డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి








**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
దోమల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం నిర్వహిస్తున్న డ్రై డే ఫ్రై డే కార్యక్రమ నిర్వహణ తీరును సంజయ్ గాంధీ నగర్ లో ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా స్థానికులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు . నిలువ ఉన్న మంచి నీళ్ళలో కూడా దోమల లార్వా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు . పూల కుండీలు , ఎయిర్ కూలర్లు , గోళాల్లో , పాత టైర్లలో , కొబ్బరి చిప్పలలో నిలువ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మురుగు నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు . గాంధీనగర్ సింగరేణి పాటశాల సమీపంలో ఉన్న మరుగు దొడ్డి ఆవరణను మున్సిపల్ సిబ్బంది పరిశుభ్రం చేశారు. అనంతరం లక్ష్మీ పురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు , మున్సిపల్ , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 01:**
ఆటో డ్రైవర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మండల ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు అడ్డూరి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు శుక్రవారం ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆటోలో వెళ్లడానికి ప్రయాణికులు కరు వయ్యారని, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం అదుకోవాలని కోరారు. ఇళ్ళు లేని నిరుపేద ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, ఆటో డ్రైవరకు నెలకు రూ.12 వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పేరబోయిన పరుశరాములు, వరదాడి భాస్కర్, బోయిని యాదగిరి. ఎం జి.సికిందర్, పెద్దగోని రాజు, శాగ శేఖర్, సత్యనారయణ,మనోజ్, సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సర్జన్ 2 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 01 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లాలో గల సామజిక ఆసుపత్రి మంథనిలో ఖాళీగా వున్నా సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎంబీబీఎస్ 2 పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయుటకు తేది 05-08-2025 మంగళవారం రోజున ఉదయం 11.00 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయములో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడును ఆసక్తి గల వైద్యులు వారి యొక్క దరఖాస్తు బయోడేటాతో పాటుగా వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్ లతో పాటుగా జిరాక్సు ప్రతులు ఒక్క సెట్ తో హాజరు కాగలరని సివిల్ అసిస్టెంట్ సర్జన్ వేతనము రూ. 52,351 అని డా. కె. శ్రీధర్ జిల్లా సూపరింటెండెంట్ తెలియచేసారు మిగతా వివరాలకు 8499061999/9491481481 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలిపారు

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు స్థానిక గాంధీనగర్లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, తాజా మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ సోషల్ మీడియా టీం సభ్యులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించ అధ్యక్షుడు బొంతల రాజేష్ మాట్లాడు తు"రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రమ ఫలితంగా అంతర్గాం, పాలకుర్తి మండలాల రైతులకు జీవితంలో మార్పు తీసుకురానున్న రెండు మహత్తర ప్రాజెక్టులు ు బండల వాగు ప్రాజెక్ట్ మరియు ముర్మూర్ ఎత్తిపోతల పథకం ు ప్రారంభంతో ఈ ప్రాజెక్టుల ద్వారా వేల ఎకరాల పొలాలకు సాగునీరు అందనుండటంతో రైతులు నీటి కోసం తలమునకలు పడే రోజులు ఇక ముగియనున్నాయి" అని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈనెల 3వ తేదీన ఉదయం 10 గంటలకు అంతర్గాం మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలో, వారికి ఘనంగా స్వాగతం పలకడమే కాక, రామగుండం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసేలా భారీ స్థాయిలో నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కార్పొరేషన్ పరిధిలోని ప్రతీ డివిజన్ నాయకులకు, సీనియర్ కార్యకర్తలకు, మాజీ కార్పొరేటర్లకు గ్రామ ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించారు.ఈ రెండు ప్రాజెక్టులు బండలవాగు, ముర్మూర్ రాయితీ పై నీటి పంపకాలు, పంటలకు నిరంతర సాగునీటి సరఫరా, భూగర్భ జలాల రీచార్జ్ వంటి ప్రయోజనాల ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయనున్నాయి.బొంతల రాజేష్మట్లాడుతూ-"ప్రతి కార్యకర్త ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించి, రైతుల అభివృద్ధికి పాలకులుగా నిలవాలి. ఈ కార్యక్రమం కేవలం ఓ ప్రారంభోత్సవం మాత్రమే కాదు- ఇది రైతుల ఆశల ఆరంభం" అని పేర్కొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించుకున్న రఘునాథపల్లి బాలుడు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 01:**
ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ రఘునాదపల్లి మండల కేంద్రానికి చెందిన ఆరు సం వత్సరాల బాలుడు చోటు సంపాదించుకున్నాడు. దీంతో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆ బాలుడికి శు క్రవారం ప్రశంసా పత్రం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన పసునూరి సురేష్ రమ్య దంపతుల ఆరు సంవత్సరాల కుమారుడు రాజా ఏకాం బరం మండల కేంద్రలోని సెయింట్ మేరీస్ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్నాడు. హర్యానా రాష్ట్రానికి చెందిన ఇం డియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐబిఆర్ అచీవర్ పేరుతో గత నెలలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన క్విజ్ పోటీలో పాల్గొన్న రాజా ఏకాంబరం సంస్థ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు టకి.. టకీలా సమాధానాలు చెప్పి అబ్బురపరిచాడు. సంస్థ ప్రతినిధులు అడిగిన 29 రాష్ట్రాల రాజధానుల పేర్లు. ఆరు జాతి చిన్నహాలు 26 ఇంగీష్ అల్ఫాబెటికకు సంబందించిన పదాలు, 19 రకాల పండ్ల పేర్లు, మానవ శరీరంలోని 14 రకాల అవయవాల పేరు, మహాత్మా గాంధీ బయోగ్రఫీతో పాటు జనరల్ నాలెడ్జికి సంబందించిన 23 ప్రశ్నలకు కేవలం నాలుగు నిమిషాల్లోనే సమాదానాలు చెప్పాడు. దీంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు దక్కింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్స్ లో చోటు దక్కించుకున్న రాజా ఏకాంబరంకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ప్రశంస పత్రం అందజేశారు. అతి పిన్న వయస్సులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్స్లో చోటు సం పాదించుకున్న రాజా ఏకాంబరంతో పాటు అతని తల్లిదండ్రులను సెయింట్ మెరీస్ స్కూల్ యాజమాన్యం. గ్రామస్థులు, పలువురు అభినందించారు

## గోదావరిఖని లక్ష్మీ నగర్ లో డ్యూటీ అకాడమీ షాప్ ప్రారంభం

చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లక్ష్మీ నగర్లో, మహేందర్ సెలక్షన్స్ ఎదురుగా "గ్లాయిమ్ బ్యూటీ అకాడమీ" అనే నూతన బ్యూటీ, మేకప్, స్కిన్ కేర్ ట్రైనింగ్ సంస్థ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి, సామాజిక సేవలో ముందుండే మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి సంస్థను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ- "ఇలాంటి క్లయిమ్ డెవలప్మెంట్ సంస్థలు యువతికి ఆదర్శంగా నిలుస్తాయ నీ. గ్లామర్ బ్యూటీ అకాడమీ వంటి సంస్థలు మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రేరణనిస్తాయి. ట్రెండింగ్ మేకప్, హెయిర్ స్టైలింగ్, స్కిన్ కేర్, మరియు మోడ్రన్ గ్లామర్ రంగాల్లో శిక్షణ అందించడం ద్వారా గ్లామర్ బ్యూటీ అకాడమీ అనేక మంది యువతకు జీవిత మార్గాన్ని చూపనుంది" అని పేర్కొన్నారు.ప్రారంభోత్సవ వేడుకలో , వ్యాపారవేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గెస్టలకు సన్మానాలు, లైవ్ డెమో సెషన్లు మరియు చిన్నపాటి కల్చరల్ ప్రోగ్రాంలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గ్లామర్ బ్యూటీ అకాడమీ వ్యవస్థాపకులు మాట్లాడుతూ - మా లక్ష్యం కేవలం బ్యూటీ శిక్షణ ఇవ్వడమే కాదు, ఒక ఒప్పంద భవిష్యత్తు నిర్మించడమే. మా విద్యార్థులు తమ స్వంత బ్యూటీ సలోన్లు ప్రారంభించే స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.



## ఎన్టిపిసి సి ఎం డిగా గురుదీప్ సింగ్ మరో ఏడాది పదవీ బాధ్యతల స్వీకరణ



**జ్యోతి నగర్ ఎన్టీపీసీ ఆగస్టు ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్ టి పి సి లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్న గురుదీప్ సింగ్ పదవీకాలం జూలై 31 తో పూర్తయింది. అయితే ఆయన స్థానంలో కొత్తగా ఎవరిని ఎంపిక చేయలేదు తిరిగి కుర్దీప్ సింగ్ కు ఏడాది కాలం పొడిగింపు ఇచ్చారు. కేంద్ర విద్యుత్ శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది దాంతో ఆయన ఆగస్టు ఒకటి నుంచి తిరిగి సీఎండిగా కొనసాగుతున్నారు.

ఈ పదవి 2026 జూలై 31 వరకు కొనసాగుతుంది. అప్పటివరకు కొత్త సీఎండీ ఎంపిక జరిగితే ఆయన పదవీ విరమణ చేస్తారు లేకపోతే మరో ఏడాది పొడిగించే అవకాశం ఉంది. కాగా ఎన్టిపిసి డైరెక్టర్ బోర్డు లోంచి ఎక్స్క్యూటివ్ డైరెక్టర్లు సుదీప్ రాజీవ్ అకౌంట్కర్ జులై 31న పదవి విరమణ చేశారు. వారి స్థానంలో కొత్తగా ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ను నియమిస్తారు.

# యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులతో ప్రయోజనమెంత?




యాడ్-ఆన్ క్రెడిట్ కార్డుల వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలూ ఉంటాయి. వాటిని ఎలా వాడుతున్నామనే దానిపై అది ఆధారపడి ఉంటుంది.ప్రైమరీ క్రెడిట్ కార్డు ప్రయోజనాలను కుటుంబంలోని ఇతర సభ్యులకూ అందించేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్రను మెరుగుపర్చుకోవచ్చు. కొత్తవారికి, పరిమిత యాక్సెస్ ఉన్న వాళ్లకు క్రెడిట్ ఉత్పత్తులను పరిచయం చేయడానికీ ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి.అర్హత లేకపోయినా..ఇంట్లో జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులకు ఉండే అర్హతలు క్రెడిట్ కార్డు పొందడానికి సరిపోకపోవచ్చు. అలాంటప్పుడు ఈ యాడ్-ఆన్ కార్డులు ఉపయోగకరంగా ఉంటాయి. ఒక్కరికి క్రెడిట్ కార్డు ఉంటే.. దాని ఆధారంగా ఇతరులకూ కార్డులు జారీ చేస్తారు. ఇంట్లో నిత్యావసరాలు, అత్యవసర ఖర్చులకు వాటిని వాడుకోవచ్చు. అలాగే వారి క్రెడిట్ హిస్టరీని మెరుగుపర్చుకోవచ్చు.అధిక క్రెడిట్ లిమిట్..యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులు తీసుకునేవారికి కొన్ని సంస్థలు అధిక ప్రయోజనాలను ఆఫర్ చేస్తుంటాయి. క్రెడిట్ పరిమితి పెంచటం, అధిక రివార్డు పాయింట్ల వంటి లాభాలు ఉంటాయి. అలాగే ప్రైమరీ కార్డుపై ఉండే ప్రయోజనాలన్నీ యాడ్ ఆన్‌లకూ వర్తింపజేస్తారు. ఫలితంగా వాటిని ఉపయోగించేవారూ క్యాష్‌బ్యాక్, రాయితీలు, రివార్డు పాయింట్ల వంటి ప్రయోజనాలను పొందొచ్చు.ప్రైమరీ కార్డుదారులకు.. యాడ్-ఆన్ కార్డులతో చేస్తున్న ఖర్చులను పర్యవేక్షించే వెసులుబాటు ఉంటుంది. ఫలితంగా ఇంట్లోవాళ్ల వ్యయాలపై పరిమితి విధించి కార్డు దుర్వినియోగాన్ని అరికట్టొచ్చు.ఈ కార్డుల బిల్లు చెల్లింపులకూ ప్రైమరీ కార్డుహోల్డరే బాధ్యుడు. యాడ్-ఆన్ కార్డు వాడుతున్నవారు వాటిని ఏమాత్రం దుర్వినియోగం చేసినా.. ఆ ప్రభావం ప్రైమరీ కార్డు ఉపయోగిస్తున్నవారిపై ఉంటుంది. వారి క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్ర దెబ్బతింటుంది. బకాయిలు పేరుకుపోయినా.. ఎగవేతలు నమోదైనా.. అది ప్రైమరీ కార్డుదారుడి రుణ అర్హతలను దెబ్బతీస్తుంది.యాడ్-కార్డులపై విచ్చలవిడిగా ఖర్చు చేస్తే అది ప్రైమరీ కార్డుదారుడికి తలకు మించిన భారంగా మారే ప్రమాదం ఉంది. బిల్లు సకాలంలో చెల్లించలేకపోతే.. అధిక వడ్డీ భరించాల్సి వస్తుంది.వార్షిక రుసుములు..కొన్ని సంస్థలు యాడ్-ఆన్ కార్డులపై ప్రత్యేక రుసుములు విధిస్తుంటాయి. వార్షిక ఫీజుతో పాటు ఇతరత్రా రుసుములు ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కార్డుకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎలాంటి రుసుములు ఉంటాయో ముందే అడిగి తెలుసుకోవాలి. లేదంటే క్రెడిట్ కార్డుల నిర్వహణ భారంగా మారుతుంది.ఎలాంటి సమస్యలు రాకుండా.. యాడ్-ఆన్ కార్డుల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలంటే కార్డుదారుల మధ్య సమన్వయం ఉండాలి. ఖర్చులపై పరిమితి, పర్యవేక్షణ, సకాలంలో చెల్లింపుల వంటి చర్యలు తీసుకోవాలి.

# బిజినెస్

## కరెంట్ ఖాతా లోటు 1 శాతమే!




ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశ కరెంట్ ఖాతా లోటు (సీఏడీ), అంచనాల కంటే తక్కువగా జీడీపీలో 1 శాతానికే పరిమితం కావొచ్చని అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది.మూలధన పెట్టుబడులు పటిష్ఠంగా ఉండటం, సరిపడా విదేశీ మారకపు నిల్వలు, తక్కువ విదేశీ రుణాలు కలిసి రానున్నాయని పేర్కొంది. ఈ సానుకూలతలన్నీ విదేశీ రుణాల సమతౌల్యానికి చేదోడుగా నిలుస్తాయని తెలిపింది. ఈ ఏడాది రేట్ల కోత ఉన్నందున, డాలరు బలహీన పడటమూ భారత ఆర్థిక వ్యవస్థకు కలిసి వస్తుందని తెలిపింది. ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, 2023-24లో కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) అంచనాలను జీడీపీలో 1 శాతానికి గోల్డ్‌మన్ శాక్స్ సవరించింది. జీడీపీలో 1.3 శాతంగా కరెంటు ఖాతా లోటు ఉండొచ్చని సంస్థ గతంలో అంచనా వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కూడా కరెంటు ఖాతా లోటు అంచనాలను 1.9 శాతం నుంచి 1.3 శాతానికి సంస్థ తగ్గించింది. 2024లో చమురు ధర బ్యారెల్‌కు 81 డాలర్ల వద్దే ఉంటుందన్న అంచనాలూ ఇందుకు దోహదం చేశాయి. అంతక్రితం చమురు ధర అంచనా 90 డాలర్లుగా ఉంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన కఠిన విధానాన్ని సడలిస్తుండడంతో భారత్‌లోకి మూలధన నిధుల ప్రవాహం జరగనుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది.2024 జూన్ నుంచి జేపీ మోర్గాన్స్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ సూచీలో భారత బాండ్లను జత చేస్తుండడంతో, విదేశాల నుంచి రుణాలు అధికంగా రావొచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ) నుంచి కూడా భారత్ ప్రయోజనం పొందొచ్చని పేర్కొంది.2023 జనవరి-నవంబరులో చమురు దిగుమతుల బిల్లు 164 బి. డాలర్లుగా నమోదైంది. 2022 ఇదే సమయంలో ఈ మొత్తం 189 బి. డాలర్లు. చమురు ధరలు 18% దిగిరావడం ఇందుకు ఉపకరించింది.సేవల వాణిజ్యం కూడా మిగులు దిశగా నమోదు కావడం కలిసొచ్చింది. అమెరికా వృద్ధిపై బలమైన అంచనాలు ఉండడంతో, సేవల ఎగుమతులు కూడా రాణిస్తాయన్న అంచనాలున్నాయి. పసిడి దిగుమతులు పెరిగినా.. చమురు దిగుమతి బిల్లు భారం తగ్గడం, సేవల ఎగుమతులు రాణిస్తున్నందున పెద్దగా ఇబ్బంది ఎదురుకాబోదు.రూపాయి.. 81కి చేరుతుందా? 'రూపాయి మారకపు విలువ తక్కువ ఊగిసలాటనే ప్రదర్శించొచ్చు. ఇతర వర్ధమాన ఆసియా దేశాల కరెన్సీలతో పోలిస్తే కాస్త వెనకబడొచ్చు. విదేశీ నిల్వలను పెంచుకోవడానికి ఆర్‌బీఐ ప్రతీ అవకాశాన్నీ వినియోగించుకోవచ్చు. వచ్చే 3-6 నెలల్లో డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 83-82 మధ్య కదలాడొచ్చు. ఆ తర్వాత వచ్చే 12 నెలల్లో 81కి చేరొచ్చ'ని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది.

## 6% కంటే తక్కువ ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులే డివిడెండ్ ప్రకటించాలి




ముంబయి: నికర నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) నిష్పత్తి 6% కంటే తక్కువ ఉన్న బ్యాంకులను మాత్రమే డివిడెండ్ ప్రకటించేందుకు అనుమతించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మంగళవారం ప్రతిపాదించింది.2005లో సవరించిన నిబంధనల ప్రకారం.. 7% కంటే తక్కువ నికర ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులు డివిడెండ్ ప్రకటించొచ్చు. 'డివిడెండ్ ప్రకటించే ఆర్థిక సంవత్సరంలో నికర ఎన్‌పీఏలు 6% కంటే తక్కువ ఉండాలని' ఆర్‌బీఐ తాజా ముసాయిదా మార్గదర్శకాల్లో పేర్కొంది. బాసెల్ 3 ప్రమాణాల అమలు, సత్వర దిద్దుబాటు చర్యల (పీసీఏ) సవరణ సందర్భంగా మార్గదర్శకాలను సమీక్షించామని ఆర్‌బీఐ తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి. డివిడెండ్ చెల్లింపులు చేసేందుకు ఎన్‌పీఏల వర్గీకరణ, మొండి బకాయిలపై కేటాయింపుల వంటి అంశాలను బ్యాంకు బోర్డులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.డివిడెండ్ ప్రకటించాలంటే ఒక వాణిజ్య బ్యాంక్ కనీసం 11.5% మూలధన లభ్యత కలిగి ఉండాలి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు 11.5%, పేమెంట్ బ్యాంకులు 15%, స్థానిక బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 9% చొప్పున ఉంచుకోవాలి. ఈ ముసాయిదాపై ప్రజలు తమ అభిప్రాయాలను జనవరి 31లోగా తెలపవచ్చని ఆర్‌బీఐ తెలిపింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మొక్కజొన్న పీచుతో టీ



మొక్కజొన్న అంటే అందరికీ ఇష్టమే.ఈ కాలంలో విరివిగా దొరికే ఇవి రుచితోనే కాదు ఆరోగ్యంలోనూ ఎంతో ఉపయోగపడతాయి. మనకు తెలియని విషయం వాటిని ఒలిచిన తర్వాత వచ్చే పీచులో కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయట.మొక్కజొన్న పీచులో క్యాల్షియం, విటమిన్ బీ2, సీ, కేలు అధికంగా ఉంటాయి. ఈ పీచుతో టీ కాచుకుని కూడా తాగొచ్చు.కిడ్నీలను డిటాక్స్ చేసుంది.. మొక్కజొన్న పీచు మూత్రపిండాలకు దివ్యౌషధంలా పని చేస్తుంది. ఇది కిడ్నీలో ఉండే ప్రమాదకరమైన టాక్సిన్లు తొలగించి, రాళ్లు తొలగించడానికి ఉపయోగపడతాయి. మొక్కజొన్న పీచుతో తయారు చేసిన టీ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నియంత్రించవచ్చు.యూరిన్ ఇన్‌ఫెక్షన్.. దీనిలో యాంటీఇన్‌ఫ్లెమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది మూత్రనాళంలో మంటను తగ్గిస్తుంది. అలాగే మూత్రంలో బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి ప్రోస్టేట్ గ్రంధిని ఆరోగ్యంగా ఉంచుతుంది.షుగర్... మొక్కజొన్న పీచులో ఫైబర్, విటమిన్లు, మినరల్సు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల రక్తంలోని చక్కెర స్థాయిని పెరగనివ్వవు. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచే ఇన్సులిన్ హార్మోన్‌ను నియంత్రించే గుణాలు దీనిలో మెండుగా ఉన్నాయి. మధుమేహం ఉన్నవారు రోజూ ఈ పీచుతో టీ కాచుకుని తాగితే చెక్కర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.బరువుకు... దీనిలో ఉండే పీచు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలో ఉండే చెడుకొవ్వులను బయటకు పంపంచి బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. అదనపు కొవ్వును కరిగిస్తుంది కూడా..



## ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..

ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.క్యాబేజీ.. ఏ,సీ,డీ విటమిన్లతోపాటు ఇండోల్-3-కార్బినోల్, యాంటీ ఆక్సిడెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.ద్రాక్ష.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.టొమాటో.. సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ము ఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్‌కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.బ్లూబెర్రీ.. యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఈ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. వీటిలోనూ.. చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను నిరోధిస్తాయి.

## మరకలు పోగొట్టే పంచదార

ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు? కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు.మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు...మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే... పూలవాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి. బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి. గడ్డిజాతి మొక్కల్ని(పోర్ట్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్)వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి. దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే



## బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి
- సంబంధిత అధికారుల వద్ద అభ్యంతరాల పరిశీలన



న్యూఢిల్లీ,ఆగస్ట్1( అక్షరం న్యూస్ :

బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్‌ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు– ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు–నమోదు చేసుకున్నట్లు– అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

## రష్యాతో చమురు బేరం కొనసాగుతుంది

- భారత్ తన వాణిజ్య అవసరాల మేరకు నడుచుకుంటుంది
- ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో విదేశాంగ ప్రతినిధి స్పష్టీకరణ



న్యూఢిల్లీ,ఆగస్ట్1 అక్షరం న్యూస్ :

భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో పాటు– రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఆచితూచి స్పందించింది. ఆ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై చెప్పడానికి ఏమీ లేదని భారత్ పేర్కొంది. ముఖ్యమైన ఎజెండాపైనే తమ రెండు దేశాలు దృష్టి సారించాయని, అదే విధంగా రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శుక్రవారం నాడిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారత్–అమెరికా దేశాల భాగస్వామ్యం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొందని తెలిపారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమైన ఎజెండాపైనే తాము దృష్టి సారించామని చెప్పారు. ఈ భాగస్వామ్యం కొనసాగుతుందని విశ్వసిస్తున్నట్టు– ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సంబంధాల్లో అమెరికాతో భారత్ బలమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు. గత కొన్నేళ్లుగా ఇవి మరింత బలపడ్డాయని చెప్పారు.ఏ రెండు దేశాల మధ్య సంబంధాలు మూడో దేశం కోణంలో చూడకూడదని, వివిధ దేశాలతో మన సంబంధాలు వేటికవే సొంత అర్హతలు కలిగి ఉన్నాయని జైశ్వాల్ అన్నారు. భారత్–రష్యా సంబంధాలపై మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య నిలకడైన సంబంధాలు ఉన్నాయని, కాలపరీక్షకు నిలిచిన భాగస్వామ్యం తమదని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయని, దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంతో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుని భారత్ ముందుకు సాగుతుందని అన్నారు. దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.

## రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం

- తీవ్రంగా ఖండించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,ఆగస్ట్1 అక్షరం న్యూస్ : మహారాష్ట్రలో ఏవిధంగా ఓట్ల చోరీ జరిగిందో బిహార్‌లోనూ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను భారత ఎన్నికల సంఘం శుక్రవారం నాడు తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, బాధ్యతా రహితమని పేర్కొంది. ప్రతిరోజూ వచ్చే ఇలాంటి బెదిరింపులను తాము పట్టించుకోమని తెలిపింది. పారదర్శకంగా పని చేస్తూ రాహుల్ వంటి వారు చేస్తున్న బాధ్యతారహిత వ్యాఖ్యలను పట్టించుకోనవసరం లేదని తమ అధికారులకు కూడా చెప్పామని ఈసీ స్పష్టం చేసింది.

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !



న్యూఢిల్లీ,ఆగస్ట్1 అక్షరం న్యూస్ :

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు.

కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక

చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ భగవత్ అరెస్ట్‌కు అప్పట్లో కుట్ర

### మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్1 అక్షరం న్యూస్ :

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు– ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు– మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు– ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు– అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు– వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు– రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

## రాహులు వ్యాఖ్యలపై సొంతపార్టీలో వ్యతిరేకత

### ఈ వ్యాఖ్యలను తప్ప పట్టిన శశి థరూర్



న్యూఢిల్లీ,ఆగస్ట్1( అక్షరం న్యూస్ :

భారత్, రష్యా సంబంధాలపై అక్కసు వెళ్లగక్కుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడాన్ని సొంత పార్టీ ఎంపీ శశిథరూర్ తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలతో విభేదిస్తున్నానని చెప్పారు. భారత్, రష్యా ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే పతనమయ్యాయని, వాటిని మరింత దిగజార్చుకోనీయండంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ట్రంప్ విమర్శలను శశిథరూర్ కొట్టిపారేశారు. భారత ఆర్థిక స్థితి ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. ట్రంప్‌ను రాహుల్ సమర్థించడంపై పార్లమెంట్ వెలుపల మీడియా ప్రశ్నించగా ఈ మేరకు స్పందించారు. రష్యాతో భారత్ ఏం చేస్తుందన్న విషయాన్ని అసలు పట్టించుకోబోమని, వారిద్దరూ మునిగిపోతుంటే మాకెందుకని, మిగిలిన అందరి గురించి పట్టించుకుంటామని ట్రంప్ పోస్టు చేసిన విషయం తెలిసిందే. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ ట్రంప్ నిజం మాట్లాడారని రాహుల్ అన్నారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్‌కు చెందిన మరో ఎంపీ కార్తి చిదంబరం కూడా రాహుల్ వ్యాఖ్యలను సమర్థించలేదు. కానీ, ట్రంప్ ఓ సంప్రదాయేతర రాజకీయ నాయకుడంటూ చురకలు అంటించారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్1 అక్షరం న్యూస్ :

సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.


నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని

హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళు తుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.

అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!

**చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.**



అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!

అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి' అని అడిగింది తల్లి. 'అవునమ్మా%ొ% నేను దాన్ని బాగా చూసుకుంటాను%ొ%' అని చెప్పాడా పిల్లవాడు.

అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.

మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం!



**ఎక్కడెక్కడి నుంచో..**

వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు%ొ% భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ %ొ% లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది.

క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.

**సీటీ ఎంఆర్ఐ...**

వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.

కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ , వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది.

## జాతీయ అవార్డు గర్వకారణం: కాసర్ల

హైదరాబాద్,ఆగస్ట్1 అక్షరం న్యూస్ :

తన పాటకు జాతీయఅవార్డు రావడంపై రచయిత కాసర్ల శ్యామ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎందరో ప్రముఖుల తర్వాత 'ఊరు పల్లెటూరు' పాట రాసిన తనకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అదృష్టంగా భావిస్తున్నానని కాసర్ల శ్యామ్ అన్నారు. ఆయన ఉత్తమ గేయ రచయితగా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ పల్లె వాతావరణం, అనుబంధాల నేపథ్యంలో వేణు యెల్దండి దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బలగం' (ఇశశెగశప ః÷ఎ।). భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చగా, 'ఊరు పల్లెటూరు' అంటూ అందరి హృదయాలను హత్తుకునేలా సాహిత్యం అందించిన కాసర్ల శ్యామ్‌కు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## కవిత దీక్షకు పోలీసుల అనుమతి నిరాకరణ

హైదరాబాద్,ఆగస్ట్1( అక్షరం న్యూస్ :

కవిత 72 గంటల దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు- ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు- సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

## ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

**దోషిగా తేల్చిన ప్రత్యేక కోర్టు**

**నేడు తీర్పును ప్రకటించే అవకాశం**

బెంగళూరు,ఆగస్ట్1 అక్షరం న్యూస్ :

అత్యాచారం కేసులో జేడీఎస్ అధినేత దేవెగౌడ మనవడు, కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలాడు. బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం ఈ తీర్పును వెలువరించింది. దీనిపై శనివారం శిక్ష ఖరారు చేయనుంది. ఈ తీర్పు వినగానే ప్రజ్వల్ కోర్టు గదిలోనే కంటతడి పెట్టుకున్నాడు. ప్రజ్వల్ అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ దారుణాన్ని రికార్డు చేసి బెదిరించే వాడంటూ ఓ మహిళ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో గతేడాది ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి 2వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసింది. విచారణలో భాగంగా 123 ఆధారాలను సేకరించింది. దీనిపై ప్రత్యేక న్యాయస్థానంలో డిసెంబర్ 31, 2024న విచారణ ప్రారంభమైంది. ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ మహిళ షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన తల్లిపై కొన్నేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు- ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించినట్లు- తెలిపింది. అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# చెరకు రసం ఎంతకాలం నిల్వ ఉంటుందో తెలుసా..



అందరూ అమితంగా ఇష్టపడే ఆరోగ్యకరమై_న పానీయాలలో చెరకు రసం ఒకటి. ఇది శరీరాన్నివెంటనే చల్లబరచి ఉత్సాహాన్ని నింపుతుంది. అంతేకాకుండా హైడ్రేటెడ్‌గా ఉంచే, శక్తినిచ్చే అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. కానీ, చెరకు రసం వెంటనే తాగమని ఎందుకు చెబుతారో మీకు తెలుసా? దానిని ఎందుకు నిల్వ చేయరు? అది చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది? చెరకు రసం గురించి తక్కువ మందికే తెలిసిన వాస్తవాలేంటి? ఈ ప్రశ్నలకు సమాధానం ఈ కథనంలో..

**చెరకు రసం తాజాగానే తాగాలా?**

చెరకు రసం తీసిన వెంటనే దానిలో ఆక్సిడేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అంటే దాని రుచి, రంగు, పోషకాలు వేగంగా మారడం ప్రారంభిస్తాయి. కాబట్టి, తాజాగా తాగడం మంచిది.

**చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది?**

చెరకు రసం 15 నుంచి 20 నిమిషాల్లోనే రంగు మారడం ప్రారంభమవుతుంది. ముఖ్యంగా వేసవిలో గంటలోనే చెడిపోతుంది. అందుకే దీన్ని తయారు చేసి వెంటనే తాగాలి.

**ఎందుకు నిల్వ చేయరు?**

చెరకు రసంలో సహజ చక్కెర పుష్కలంగా ఉంటుంది. ఇది బ్యాక్టీరియా వేగంగా పెరిగేందుకు అనువైన పదార్థం. మీరు నిల్వ చేయడానికి ప్రయత్నించినా అది త్వరగా పులిసి పుల్లగా లేదా విషపూరితంగా మారుతుంది.

**ఫ్రిజ్‌లో ఉంచవచ్చా?**

కాసేపు ఆగి తాగాలి అని భావిస్తే చెరకు రసాన్ని 30-40 నిమిషాలకు మించి ఫ్రిజ్‌లో ఉంచకండి. ఆ సమయానికే రుచి చెడిపోయి పోషకాలు తగ్గిపోవచ్చు. కానీ, హానికరం కాదు.

## కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పడే ప్రకటన




విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.

## రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి

**రుద్రవీణను ఉపయోగిస్తున్న ఎఆర్ రహమాన్**



బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ'దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటు-డు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటు-డు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కై-కేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు- సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు- తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.

# మహావతార్ నరసింహకు జనం నీరాజనం





పౌరాణిక పాత్రలకు తిరుగులేదని మరోసారి నిరూపించింది 'మహావతార్ నరసింహ' అనే సినిమా. నిజానికి, ఈ సినిమాని హోంబాలే ప్రొడక్షన్స్ వాళ్ళు రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చేవరకు అసలు ఈ సినిమా ఒకటి ఉందని కూడా ఆడియన్స్‌కి తెలియదు. హోంబాలే ఫ్యాన్ ఇండియా లెవెల్‌లో సినిమాని రిలీజ్ చేయడానికి రెడీ అవ్వడం, తెలుగులో గీత ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడంతో సినిమా మీద చర్చ జరిగింది. తర్వాత వచ్చిన ట్రైలర్ కూడా పెద్దగా ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించలేకపోయింది. కానీ, సినిమా చూసిన వారంతా సినిమా అద్భుతం అంటూ అబ్బురపడుతూ సోషల్ మీడియాలో మౌత్ టాక్ స్ప్రెడ్ చేయడంతో సినిమాకి ఇప్పుడు కలెక్షన్ల వర్షం కురుస్తోంది. తాజాగా, ఈ సినిమా ఇప్పటివరకు 53 కోట్ల రూపాయల కలెక్షన్లు రాబట్టినట్లుగా అధికారికంగా ప్రకటించింది సినిమా యూనిట్. ఇప్పటివరకు ఈ సినిమా 53 కోట్ల బాక్స్ ఆఫీస్ గ్రాస్ సాధించినట్లు-వెల్లడించారు. ఈ సినిమాని క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శిల్పా ధావన్ నిర్మించగా, అశ్విన్ దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమాని హిందీలో అనిల్ తడానికి సంబంధించిన ఏ ఏ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూట్ చేయగా, ఒక్కొక్క భాషలో ఆయా భాషల్లో సిద్ధహస్తులైన డిస్ట్రిబ్యూటర్ల చేత రిలీజ్ చేయించారు. దీంతో సినిమా మీద అందరి దృష్టి పడడమే కాదు, సినిమా మంచి టాక్‌తో దూసుకుపోయింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తెలుగు రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి విజయ్ దేవరకొండ కింగ్డమ్ సినిమా కంటే కొన్ని చోట్ల ఈ సినిమా బుకింగ్స్‌లో డామినేట్ చేయడం గమనార్హం. దాదాపు వారం గడుస్తోంది.




# ఆసక్తికరంగా వచ్చిన వాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటీవలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ం గణేష్, కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

# అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్







**చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు-డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటు-లో ఉన్నప్పుడు ఎటు-వంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్టును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

**ఈ పర్యటన ఐకమత్యాన్ఇన చాటిందన్న ప్రధాని**

న్యూఢిల్లీ,ఆగస్ట్1 జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.



# 224పరుగులకు ఆలౌటైన టీమిండియా

### అర్ధ సెంచరీతో ఆడుకున్న కరుణ్ నాయర్

### 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్




ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్తానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

## కరుణ్ నాయర్, ప్రసిద్ధ్ కృష్ణకు ఇదే చివరి అవకాశం!


టీమ్ ఇండియాలో నాలుగు ప్రధాన మార్పులు చోటు చేసుకున్నాయి. గాయపడిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇచ్చారు. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా స్థానంలో ప్రసీద్ కృష్ణకు, శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్‌కు, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ఆకాష్ దీప్‌కు అవకాశం ఇచ్చారు. అయితే ముఖ్యంగా కరుణ్ నాయర్, ప్రసిద్ధ్ కృష్ణకు బహుషా ఇదే చివరి అవకాశం అయ్యే ప్రమాదం ఉంది. ఒక వేళ వాళ్లు ఇందులోనూ రాణిచలేకపోతే.కరుణ్ నాయర్ కు చివరి అవకాశం లభించింది. తొలి మూడు మ్యాచ?ల్లో బాగా రాణించకపోవడంతో కరుణ్ 4వ టెస్ట్ మ్యాచ్ కు దూరమయ్యాడు. ఇప్పుడు శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ ను జట్టులోకి తీసుకున్నారు. కాబట్టి కరుణ్ తన కెరీర్ ను కాపాడుకోవాలంటే డూ ఆర్ డై మ్యాచ్ అయిన ఓవల్ టెస్ట్ మ్యాచ్ లో మెరవాలి.జట్టు పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో ప్రసీద్ కృష్ణకు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం కల్పించారు. ప్రసీద్ కూడా ఈ సిరీస్‌లో పెద్దగా రాణించలేదు. అందువల్ల అతన్ని కూడా జట్టు నుండి తొలగించారు. కానీ ఇప్పుడు ప్రసీద్‌కు చివరి టెస్ట్‌లో చివరి అవకాశం దొరికింది.గాయం కారణంగా టీం ఇండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ చివరి టెస్ట్‌కు దూరమయ్యాడు. అందువలన ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించింది. ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో ఉన్నాడు, కానీ గాయం కారణంగా అతను జట్టుకు దూరమయ్యాడు. ఇప్పుడు అతనికి జట్టులో స్థానం లభించడంతో ధ్రువ్ జురెల్ బాగా రాణించాల్సి ఉంటుంది.ఈ సిరీస్ మొత్తంలో ఒక్క అవకాశం కూడా దక్కని అతికొద్ది మంది ఆటగాళ్లలో కుల్దీప్ ఒకడు. ఇంగ్లాండ్ జట్టులో ప్రధాన స్పిన్నర్‌గా వచ్చిన కుల్దీప్ బెంచ్ మీద వేచి ఉండటం తప్ప మరేమీ చేయలేకపోయాడు. అతనితో పాటు అభిమన్యు ఈశ్వరన్, అర్ష్‌దీప్ సింగ్ కూడా అవకాశం దక్కకుండా బెంచ్ మీద కూర్చోవాల్సి వచ్చింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ రాణించకుంటే కరుణ్ నాయర్ ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాల్సిందే అనే ప్రచారం జరుగుతోంది.

# రామయణం కోసం కిశోర్‌ను వదిలేసిన రణ్‌బీర్





రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా కోసం కిశోర్ కుమార్ బయోపిక్‌ను రణ్‌బీర్ వదులుకున్నారని బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ బసు తెలిపారు. మంచి నిర్ణయమే తీసుకున్నారని ప్రశంసించారు. దివంగత గాయకుడు, నటు-డు కిశోర్ కుమార్ బయోపిక్ గురించి కూడా అనురాగ్ బసు మాట్లాడారు.నేను రణ్‌బీర్‌తో మరో సినిమా చేయాలని ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. కానీ, మా ప్రయత్నాలు ఫలించడం లేదు. రణ్‌బీర్ తన జీవితంలో ఏ విషయంలోనైనా నిజాయతీగా నిర్ణయాలు తీసుకుంటాడు. రామాయణఆఫర్ వచ్చినప్పుడే కిశోర్ కుమార్ బయోపిక్‌లోనూ అవకాశం వచ్చింది. ఈ రెండింటిలో ఏదోఒకటి ఎంపిక చేసుకోవడం చాలా కష్టం. రెండూ గొప్ప చిత్రాలే. ఫైనల్‌గా రణ్‌బీర్ రామాయణను ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కోసం ఆ బయోపిక్‌ను వదులుకున్నారని తెలిపారు. అనురాగ్ బసు కాంబినేషన్‌లో రణ్‌బీర్ హీరోగా 'బర్ఫీ', 'జగ్గా జాసూస్' రెండు సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. ఇక కిశోర్‌కుమార్ బయోపిక్‌లో ఆమిర్ ఖాన్ నటించనున్నట్లు- వస్తోన్న వార్తలపై అనురాగ్ బసు స్పందించారు. దాని గురించి ఇప్పుడే చెప్పలేనన్నారు. అన్నీ ఓకే అయ్యాక అగ్రిమెంట్ మీద సంతకం చేసిన తర్వాతనే అధికారికంగా వెల్లడిస్తానన్నారు. ఇక రణ్‌బీర్ ప్రధాన పాత్రలో నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా 'రామాయణ' రానుంది. వచ్చే ఏడాది దీపావళికి మొదటి పార్ట్ ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 2027లో రెండో భాగం విడుదల కానుంది.


## చకచకా పెద్ది మూవీ షూటింగ్




కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తోపాటు-, ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు-డు శివరాజ్ కుమార్‌తోపాటు-, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.



## అంపైర్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం



ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్‌ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు.అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు చేయడమే దానికి ప్రధాన కారణం.ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్‌ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు. అయితే అప్పటికే ఆ బంతి బ్యాటును తాకింది. దాన్ని గమనించని బౌలర్, ఇతర ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అదే సమయంలో అంపైర్ గా వ్యవహరిస్తున్న కుమార్ ధర్మసేన.. 15 సెకన్ల రివ్యూ సమయం అవ్వకముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సైగలు చేస్తూ హింట్ ఇచ్చాడు.ఆ బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తాకిందని చేతి వేళ్లతో బౌలర్ జోష్ టంగ్‌కు సిగ్నల్ ఇచ్చాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఆ బంతికి రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఆ బంతికి ఇంగ్లాండ్ ఆటగాళ్లు రివ్యూ కోరితే వాళ్లకు ఓ రివ్యూ పోయేది. అయితే ఈ క్రమంలో ఇంగ్లాండ్ రివ్యూ కోల్పోకుండా అంపైర్ కాపాడడని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది.

## టెస్టు ఫార్మాట్‌లో రాణించిన కరుణ్ నాయర్



భారత క్రికెట్‌లో ఒకప్పుడు తారాజువ్వలా దూసుకొచ్చి అంతలోనే తెరమరుగైన క్రికెటర్ కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు ఫార్మాట్?లో సత్తా చాటాడు. ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్‌లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన నాయర్, భారత్‌కు దన్నుగా నిలిచాడు. దాదాపు దశాబ్దం క్రితం ఇంగ్లండ్‌పై చేసిన అజేయ ట్రిపుల్ సెంచరీ తర్వాత, టెస్టుల్లో అతని మొదటి 50ం స్కోరు ఇదే కావడం విశేషం. అంటే సరిగ్గా 3,148 రోజుల నిరీక్షణ తర్వాత కరుణ్ నాయర్ యాభైకి పైగా పరుగులు చేయడం ఇప్పుడే కావడం గమనార్హం.ఈ సిరీస్‌లోని మొదటి మూడు టెస్టుల్లో కరుణ్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. మొదటి టెస్టులో ఓ ఇన్నింగ్స్?లో ఏకంగా డకౌట్ అయ్యాడు, మరో ఇన్నింగ్స్ లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 31, 26 పరుగులు చేశాడు. మూడో టెస్టులో 40 పరుగులు చేసి కొంత ఆశలు రేపినప్పటికీ, తర్వాతి ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో నాలుగో టెస్టుకు అతన్ని జట్టు నుంచి తప్పించారు. అయితే, చివరిదైన ఐదో టెస్టుకు మళ్లీ అతనికి అవకాశం దక్కింది, ఈసారి అతను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు.మామూలు పరిస్థితుల్లో ఆడితే కరుణ్ నాయర్ అర్ధ సెంచరీకి ఇంత ప్రాముఖ్యం లభించేది కాదు. ఓవల్ పిచ్ పచ్చగా, బౌలర్లకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో, పైగా మబ్బులు కమ్మేసిన వాతావరణంలో బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్‌మెన్‌లకు సవాలుగా మారింది. భారత జట్టు 83/3 తో కష్టాల్లో ఉన్నప్పుడు కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. తన అనుభవాన్ని రంగరించి బ్యాటింగ్ చేస్తూ 98 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 బౌండరీలు ఉన్నాయి. జట్టు స్కోరు 200 దాటడంలో, వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో నాయర్ కీలక పాత్ర పోషించాడు. పిచ్ కఠినంగా ఉండటం, ఒకవైపు వికెట్లు పడిపోతున్న సమయంలో ఇంగ్లాండ్ బౌలర్లకు ఎదొరొడ్డి 52 పరుగులతో అజేయంగా నిలవడంతో మొదటి రోజు ఆటలో కరుణ్ ప్రత్యేకంగా నిలిచాడు.2016 డిసెంబర్ 19న చెన్నైలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో కరుణ్ నాయర్ అద్భుతమైన అజేయ 303 పరుగులు చేశాడు. అది అతని టెస్టు కెరీర్‌లో కేవలం మూడో టెస్టు మాత్రమే. ఆ ఇన్నింగ్స్‌లో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో భారత బ్యాట్స్‌మెన్‌గా నాయర్ చరిత్ర సృష్టించాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్?పై టీమిండియా ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఆ స్థాయిలో మళ్లీ ప్రదర్శన చేయలేకపోయాడు. తర్వాత అతని ఫామ్ కూడా పడిపోయింది. జట్టులో అతనికి చాలాసార్లు అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో అతను జట్టు నుంచి దూరమయ్యాడు. ఆ తర్వాత సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు భారత టెస్టు జట్టుకు దూరమయ్యాడు.జాతీయ జట్టుకు దూరమైనప్పటికీ, కరుణ్ నాయర్ దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించాడు. 2023-24 దేశీయ సీజన్‌కు ముందు కర్ణాటక నుంచి విదర్భకు మారిన తర్వాత అతని కెరీర్ కాస్త గాడినపడింది. 2023-24 సీజన్‌లో అతను 10 మ్యాచ్‌లలో 690 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2024-25 రంజీ ట్రోఫీలో మరింత మెరుగ్గా రాణించి 9 మ్యాచ్‌లలో 863 పరుగులు సాధించాడు. రంజీ ఫైనల్‌లో కేరళపై సెంచరీ చేసి విదర్భకు మూడో రంజీ ట్రోఫీ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత కరుణ్ నాయర్‌కు ప్రస్తు ఇంగ్లాండ్ టూర్?లో చోటు దక్కింది.33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇప్పటివరకు భారత జట్టు తరపున 9 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు (ఓవల్ టెస్ట్‌ను మినహాయించి). ఈ 9 టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌లలో అతను 505 పరుగులు చేశాడు,

# తెలుగు చిత్రాలకు అవార్డులు గర్వకారణం

### సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు1( తెలుగు సినిమాలకు ఏడు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించడంపై తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలుగువారికి గర్వకారణమని అన్నారు. అవార్డులు పొందిన చిత్రాలకు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, చిత్ర బృందాలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఎంపిక కావడం, తెలంగాణలోని పల్లె ఆప్యాయతను కళ్లకు కట్టినట్లు- చూపిన 'బలగం' సినిమాలో పాట రాసిన రచయిత కాసర్ల శ్యామ్‌కు జాతీయ అవార్డు లభించడం అభినందనీయమని చెప్పారు. బేబీ, హను-మాన్ చిత్రాలకు రెండేసి అవార్డులు.. గాంధీ తాత చెట్టు- సినిమాలో నటించిన సుకృతి వేణి ఉత్తమ బాలనటిగా ఎంపిక కావడం తెలుగు సినీ పరిశ్రమ ప్రతిభను చాటిచెబుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి సినీ పరిశ్రమను తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులతో సత్కరించి ప్రోత్సహించినట్లు- గుర్తు చేశారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినీ రంగాన్ని నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609